RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

డిసెంబర్ : 10 మంగళవారం సంపుటి : 28 సంచిక : 289




2లో

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్, ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

# ఏ ఒక్కరినీ వదలను, ప్రతి ఒక్కరిని కలుపుకు పోతా

- నియోజకవర్గ సమావేశంలో వైకాపా ఇన్చార్జి కేపీ
- ఆత్మీయ కలయికతో కేడర్లో కనిపించిన జోష్
- నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిన కళ్యాణమండపం







2లో

# భవిష్యత్తు మనదే - ఎవరు అధైర్యపడవద్దు





**- జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు బూచేపల్లి**


అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 09): కూటమి ప్రభుత్వ అరాచక పాలన ఐదు నెలల్లోనే రాష్ట్ర ప్రజలకు అర్థమై ఉంటుందని, కూటమి ప్రభుత్వాన్ని భవిష్యత్తులో కూకటివేళ్లతో పెక లిద్దామని, ఎవరు అధైర్యపడవద్దు అండగా మేమున్నామంటూ జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ముందుగా పట్టణ ప్రధాన రహదారిలో గల దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. స్థానిక వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో బూచేపల్లి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు నెలల కాలంలోనే లక్షలాదిమంది ప్రజల ఆశీస్సులను పొందిన తాటిపర్తి నిజంగా అభినందనీయుడు అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తనపై అక్రమ కేసులు బనాయిస్తున్న ఇబ్బందులకు గురి చేస్తున్న జగనన్న వెంటనే నా పయనం అంటూ జగనన్న తమ్ముడిగా భవిష్యత్తులో చరిత్రలో నిలుస్తారన్నారు. ఇటువంటి నాయకుడిని ఆదరించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అడ్డగోలు అలవి గాని హామీలతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందని ఈవీఎంల ప్రభుత్వంగా అధికార ప్రభుత్వం చరిత్రలో నిలిచిందన్నారు.ఎన్నికల నాడు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ నియంత పాలనను కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే ఒకవైపు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారాన్ని చలాయిస్తూ మంగళవారం ప్రభుత్వంగా అప్పులు చేస్తూ ప్రశ్నిస్తున్న నాయకులు ప్రజలపై అక్రమ కేసులను బనాయిస్తున్నారన్నారు.

2లో

## భూ ఆక్రమణ దారులపై క్రిమినల్ చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే కందుల
- భూ ఆక్రమ దారులపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు చేయండి అంటూ తహసీల్దార్ కు ఆదేశాలు





అగ్ని న్యూస్, తర్లుపాడు (డిసెంబర్ 09): భూ ఆక్రమణ దారులపై క్రిమినల్ చర్యలు తప్పవని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలం లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ యు విజయ భాస్కర్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిధిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి చెన్నారెడ్డి పల్లి టీడీపీ నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి లు పుష్పగుచ్ఛం,శాలువాతో సాధార స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి రెవిన్యూ సదస్సు లో ప్రజల వద్దనుండి అర్జీలు స్వీకరించారు. చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకాలో సర్వే నంబర్ 156/2, 150/2 2.18 సెంట్ల భూమి వారసత్వంగా సంక్రమించిన తమ భూమిని అన్యాక్రాంతంగా పోలేబోయిన వెంకటేశ్వర్లు ఆన్లైన్ లో ఎక్కించు కున్నారని గుమ్మా విష్ణు, ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి తెలియజేశారు. సర్వేనంబర్ 170/1 వాళ్ళ పిత్రార్జితం నుండి సంక్రమించిన 2.40 సెంట్ల భూమి 2016 వరకు కూడా తాడి పెద్దక్క పై ఆన్లైన్లో ఉందని తర్వాత నుండి అన్యాక్రాంతంగా పోలేబోయిన సురేష్ ఆన్లైన్ ఎక్కించుకొని ఇబ్బంది

8లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్, ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 09): త్రిపురాంతకం మండలం విశ్వానాధపురం గ్రామం లోని రైతు సేవా కేంద్రం వద్ద ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లు సోమవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని రైతులకు ఎరిక్షన్ బాబు భరోసా అందించారు.ఈ కార్యక్రమంలో మండలం అధికారులు,టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏ ఒక్కరినీ వదలను, ప్రతి ఒక్కరిని కలుపుకు పోతా

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 09): పట్టణం లోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో సోమవారం వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ , మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు , ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , జిల్లా వైసీపీ అధ్యక్షులు , దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మనమంతా జగనన్న సైనికులమని, ప్రతి ఒక్కరిని కలుపుపోతానని, స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం బాధించిందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఎన్నికల ఫలితాలపై ఈవీఎంల మిషన్ల మీద అనుమానాలు ఉన్నాయన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేందుకు పార్టీ అధిష్టానం,జిల్లా నాయకత్వం పని చేస్తుందన్నారు.చెవిరెడ్డి మాట్లాడుతూ అధికారం ఉందనే ఉద్దేశ్యంతో టీడీపీ కార్యకర్తలు అన్యాయంగా,దౌర్జన్యంగా దాడులు చేయడం సరికాదు,సమంజసం కాదు, కార్యకర్తలకు నేను అండగా ఉంటాను ...ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడొద్దు అన్నారు. జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వెంకాయమ్మ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అధినేత జగనన్న ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు.అన్ని విధాలుగా పార్టీ కార్యకర్తలను ఆదుకోవడానికి నాయకులందరం మీ వెంటే ఉంటామన్నారు.ఈ సమావేశంలో ఆరు మండలాల వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి కి పలువురు నాయకుల పరామర్శ



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 09):

మాజీ శాసనసభ్యులు కెపి కొండారెడ్డి ని,పలువురు వైకాపా నాయకులు సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. సోమవారం మార్కాపురం లోని మాజీ ఎమ్మెల్యే కేపీ ఇంటికి వచ్చిన నాయకులు,ఆయన తో కొద్ది సేపు మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి గురించి విచారించారు.

## భవిష్యత్తు మనదే - ఎవరు అధైర్యపడవద్దు

మొదటి పేజి తరువాయి

ర్యాలీగా బయలుదేరి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. స్థానిక వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో బూచేపల్లి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు నెలల కాలంలోనే లక్షలాదిమంది ప్రజల ఆశీస్సులను పొందిన తాటిపర్తి నిజంగా అభినందనీయుడు అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తనపై అక్రమ కేసులు బనాయిస్తున్న ఇబ్బందులకు గురి చేస్తున్న జగనన్న వెంటనే నా పయనం అంటూ జగనన్న తమ్ముడిగా భవిష్యత్తులో చరిత్రలో నిలుస్తారన్నారు. ఇటువంటి నాయకుడిని ఆదరించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అడ్డగోలు అలవి గాని హామీలతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందని ఈవీఎంల ప్రభుత్వంగా అధికార ప్రభుత్వం చరిత్రలో నిలిచిందన్నారు. ఎన్నికల నాడు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ నియంత పాలననుకొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటే ఒకవైపు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారాన్ని చలాయిస్తూ మంగళవారం ప్రభుత్వంగా అప్పులు చేస్తూ ప్రశ్నిస్తున్న నాయకులు ప్రజలపై అక్రమ కేసులను బనాయిస్తున్నారన్నారు. గడిచిన ఐదు నెలల కాలంలో సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసిన ఘనత కేవలం కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ప్రస్తుతం పరిశీలన పేరిట పెన్షన్లను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. మన ప్రభుత్వంలో అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి దేశ రాజకీయ చరిత్రలో అత్యున్నత స్థానం పొందిన ఏకైక నాయకుడు మన జగనన్న మాత్రమే అన్నారు. మన ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో మనం చేపట్టిన సంక్షేమ పథకాలు కులమత పార్టీలకు అతీతంగా ఎలా అమలు చేశాము ఈపాటికి రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు.మనం చెప్పామంటే చేస్తామని వారు చెప్పారు అంటే చూస్తామంటూ కప్పదాటు గంతులకు అలవాటు పడడం వారికి రివాజ్ గా మారిందన్నారు.అందుకే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరు రాష్ట్రానికి వినాశకంగా మారిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం వారిని నైతికంగా ఇబ్బందులు పెట్టడం రాక్షస పాలనకు నిదర్శనంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రస్తుత గెలుపు ఎలా ఉందో రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అని గెలుపు అనంతరం కూటమి ప్రభుత్వ పనితీరును రాష్ట్ర ప్రజలంతా విమర్శిస్తున్నారన్నారు. మనమేమి రాతియుగంలో లేమని చెప్పిన ప్రతి మాటను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్న విషయాన్ని కూటమీ ప్రభుత్వ పెద్దలు గుర్తు చేసుకోవాలన్నారు. మేము ఏమి చెప్పినా ఏమి చేసినా అడిగే స్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని భ్రమలో కూటమిప్రభుత్వం బ్రతుకుతున్నదని త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజల చేతులలో బంగపాటు తప్పదన్నారు.జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మాజీమంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఆనతి కాలంలోనే ప్రజల నుండి విమర్శలను ఎదుర్కొంటున్న ఏకైక పార్టీగా కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో నిలుస్తుందన్నారు. ప్రశ్నిస్తాం అన్న నాయకుడు తన ప్రశ్నలను మర్చిపోయారని కూటమి ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలను ప్రశ్నించడం మానుకొని ప్రజలు విమర్శించే స్థాయిలో తన పనితీరును ప్రదర్శిస్తున్నారు అన్నారు. నిజంగానాయకుడు అనేవాడు తాను ఏ రీతిలో గెలుపొందాను ఎటువంటి హామీలను ప్రజలకి ఇచ్చాను వాటిని అమలు చేయడానికి ఎలా చర్యలు చేపడుతున్నాను అన్న రీతిలో ఆలోచించాలని అలా కాక హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులను బనాయిస్తుంటే ఎందుకు వెనుకంజ వేస్తున్నారు అంటూ ఆ పార్టీకి చెందిన వారే అయోమయంలో పడ్డారన్నారు. గతంలో ప్రతి సంక్షేమ పథకం సక్రమంగా నేరుగా రాష్ట్ర ప్రజల దరి చేరిందని మరి ఎందుకు ప్రస్తుతం సంక్షేమ పథకాల అమలు వెనుకంజలో ఉందంటూ ఆ పార్టీకి చెందిన వారే ప్రశ్నిస్తున్న విషయం ప్రశ్నించడానికి వచ్చిన నాయకుడికి తెలియలేదా అంటూ ఆయన అన్నారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి మాట్లాడుతూ మనమంతా జగనన్న తమ్ముళ్లమే అన్నారు. అధికార అరాచక కూటమి ప్రభుత్వం అధికార పీఠం చేపట్టిన వెంటనే తామంతా శాశ్వతంగా అధికారం చలా ఇస్తామన్న రీతిలో పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులను బనాయిస్తూ వైయస్ఆర్సీపీ కార్యకర్తలతో పాటు ప్రజలను సైతం భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కేవలం మీ ప్రభుత్వానికి చెందిన వారే మీ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ మీపై మీ పచ్చ పత్రికలలోనే కామెంట్లు చేసిన విషయాన్ని పాపం మరిచినట్టు ఉన్నారన్నారు. ఆ కామెంట్లను తాను ప్రస్తావిస్తే తనపై అక్రమ కేసులను బనయించారని ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తేట తెల్లమైందన్నారు ప్రపంచ రాజకీయ చరిత్రలో సమస్యలపై స్పందించిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరిన సమస్యలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులను బనాయించిన ఘనత ప్రజలను సైతం ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందన్నారు. నిజంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తే ఏనాడు రాష్ట్ర ప్రజలు రోడ్డు ఎక్కే వారు కాదన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో రాష్ట్రంలోని ప్రజలంతారోడ్డు ఎక్కే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్ర ప్రజలు తిలోదకాలు ఇచ్చే పరిస్థితి ఉందన్నారు. తాను క్రింది స్థాయి నుండి వచ్చానని నాకు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎన్నడూ ఉంటాయని ఆయన తెలియజేశారు.వైఎస్ఆర్సిపి కార్యకర్తలను జగనన్న ఏనాడు మరువరని ప్రతి ఒక్కరు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తూనే ఉంటారని భవిష్యత్తు మనదే అంటూ పార్టీ ఉన్నతి కోసం కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా ప్రధాన రహదారిలో గల పాదయాత్రగా సభస్థలికి చేరుకున్నారు.కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ లతోపాటు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పారిశుద్ధ్యమా నీ చిరునామా ఎక్కడ?

**- పందుల స్వైర విహారం**

**- దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు**



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 09):

పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు కోటగడ్డ వీధిలోని కోట గడ్డ అర్బన్ హెల్త్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర బాలికల వసతి గృహం పక్కన బజార్ లో బురద నీరు మొత్తం రోడ్లపై చేరింది. ఈ బురద రోడ్లపై చేరడంతో దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు నడవడానికి కూడా ముక్కులు మూసుకొని మరీ నడుస్తున్నారు. పందులు కూడా స్వైర విహారం చేస్తున్నాయి. బురదతో దుర్గంధ వాసన కూడా వెదజల్లుతుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలో పందుల స్వైర విహారం చేయకుండా, ఈ ప్రాంతాన్ని శుభ్రపరచి బ్లీచింగ్ చల్లి శుభ్రపరచవలసిందిగా ప్రజలు కోరుచున్నారు.

# కొంగలవీడు లో పారిశుద్ధ్య పనులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 09):

కొంగలవీడు గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం గ్రామంలో కొంగలవీడు గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న భర్త రాజ భూపాల్ గ్రామం మొత్తము శానిటైజేషన్ చేయించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న భర్త రాజ భూపాల్ ని అభినందించారు.



# శ్రీనివాస రావు సేవలు ఆదర్శనీయం

**- యం ఇ ఓ లు ఆంజనేయులు, మల్లు నాయక్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 09): మండలం లోని యం పి పి యస్ వెంకటాద్రి పాలెం లో విధులు నిర్వహిస్తున్న కొల్లిబోయిన శ్రీనివాసరావు బదిలి పై జరుగుమల్లి మండలానికి వెళ్లిన సందర్భంగా పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగినది. ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంఈఓ ఆంజనేయులు ముఖ్య అతిధి గా హాజరై శ్రీనివాసరావు పాఠశాల విషయాలలో అన్నింటిలో ముందుంటు ఎప్పటికప్పుడు పని విషయంలో నిరంతర శ్రామికునిగా ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. పాఠశాల సిబ్బంది , తల్లిదండ్రులు , విద్యార్థుల కు ఆదర్శనీయంగ మార్గదర్శకత్వం చూపే వారన్నారు. పాఠశాలలో సమావేశాలు ,ఆన్ లైన్ విషయాలు , మధ్యాహ్న భోజన పర్యవేక్షణ లో ఎక్కడా అలసత్వం లేకుండా చక్కగా తనవంతు కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో ఆచరణలో పెట్టే వారని , ప్రతీ ఒక్కరికీ మంచి ఉపాధ్యాయునిగా మార్గదర్శకునిగా ఆయన సేవలు మరువ లేనివని శ్రీనివాసరావును అభినందించారు. మరో ముఖ్య అతిధి యం ఇ ఓ 2 మల్లూ నాయక్ మంచి విలువలతో కూడిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అని ఎల్లవేళలా అన్ని విషయాలలో పాఠశాల నిర్వహణ లో ఒక కొత్త ఒరవడి రూపొందించారని అభినందించారు. వీరభద్రాపురం కాంప్లెక్స్ జనరల్ సెక్రటరీ జిలానీ బాషా మాట్లాడుతూ మంచి మిత్రుడని,పాఠశాల నిర్వహణ లో రోజురోజుకూ మారుతున్న మార్పులకు అనుగుణంగా పాఠశాల నిర్వహణలో విద్యార్థులు తల్లిదండ్రుల తో స్నేహపూర్వక వాతావరణంతో అందరివాడయ్యారని కొనియాడారు. కాంప్లెక్స్ సి ఆర్ యం టీ జి వి యల్ యస్ మూర్తి మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలలో ఎంతో ఉత్సాహంగా వుంటూ. మంచి సేవలు అందించారని , అన్ని విషయాలలో చాలా చక్కని సహకారం అందించారని ఆయన సేవలను కొనియాడారు. ప్రధాన ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి , ఉపాధ్యాయులు చెన్నకేశవరావు, నాగజ్యోతి, శాంతి,లక్ష్మీ కృప శ్రీనివాసరావు లు పాఠశాలకు చక్కని మార్గదర్శనం చేశారనీ , ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్ యం టీ లు కోటేశ్వర రావు, యల్లయ్య, హనుమా నాయక్ , ఉపాధ్యాయులు యం శ్రీకాంత్ , గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసరావు కు ఆత్మీయ సన్మానం తో గౌరవించారు. పూలదండ ,శాలువా లతోఅందరూ శ్రీనివాసరావును అభినందించారు.

# రబీ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 09): సబ్ డివిజన్ పరిధిలోని ఎర్రగొండపాలెం, దోర్నాల, పుల్లలచెరువు, త్రిపురాంతకం, మండలాల వ్యవసాయధికారులకు,వ్యవసాయ విస్తరణాధికారులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్ కే వి వై రఫ్తార్ పథకము 2024-25 క్రింద కెపాసిటీ ఎన్హాన్స్మెంట్, రబీ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ డి. పి. డి. యం. సుబ్రహ్మణ్యేశ్వర రావు, భూసార పరీక్షా ఫలితాలను రైతులకు తెలియజేసి, నేల ఆరోగ్యం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం గురించి, రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచి నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త రామ్మోహన్, జీవన ఎరువులు, జీవ శిలీంధ్ర నాసినులు, పంట దశలు, పురుగులు, తెగుళ్లు, పోషకలోపల మొబైల్ అప్లికేషన్, యన్. పి. యస్. యస్. అప్లికేషన్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం,దర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రమేష్ కంది, మిరప, మొక్కజొన్న పంటల్లో ఎరువులు యాజమాన్యం,పురుగులు తెగుళ్ల యాజమాన్యం గురించి తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం,దర్శి ఎస్ యం ఎస్ డా వేంకటేశ్వర రెడ్డి వరి పంటలో పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు జె.వెంకట్రావు మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో పంట నమోదు చేయు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, సూచనలు పంట నమోదు గురించి రైతులకి ఏ విధంగా అవగాహన కల్పించారు వివరించారు. అలాగే పొలం బడి కార్యక్రమంలో పాటించవలసిన విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు ఎ. శైలజా రాణి, వి. వి. శేషమ్మ, ఎర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని 4 మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 09):

మండలం లోని తంగిరాలపల్లె లో సోమవారం టిడిపి నాయకులు, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. సుమారు 10 లక్షల రూపాయల వ్యయం తో ఈ సిమెంట్ రోడ్డు ను నిర్మించడం జరుగుతుందని ఐటిడిపి అధ్యక్షులు నక్కా శీను, టిడిపి బీసీ మీడియా సెల్ కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య తెలిపారు. కొన్నేళ్లుగా ఈ వీధిలో ప్రజలు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు పడే వారిని వాటిని గుర్తించి ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో ప్రారంభమైన పల్లె పండుగ కార్యక్రమంలో ఈ వీధికి సిమెంట్ రోడ్డు రాబోతుందని గుర్తు చేశారు. మండలం లోని పంచాయతీల్లో ఇప్పటివరకు సిమెంట్ రోడ్లు, మురికినీటి కాలువలు నిర్మాణానికి నోచుకోకుండా ఉందని వాటన్నిటిని కూడా గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఈ పనులన్నిటిని పూర్తి చేయించి ప్రజలకు మేలు చేకూర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ బాలాజీ నాయక్, గుమ్మా చిన్న గంగరాజు, మండల బీసీల అధ్యక్షులు కన్నెబోయిన సుబ్బయ్య, పిన్నిక వెంకటశేషయ్య, పిన్నిక ఆయన సుబ్బారావు, కుర్రా తిరుమలయ్య, పోటు శ్రీను, కుర్రా ఏడుకొండలు, తోకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించం

**- సీఐ ప్రభాకర్ రావు**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (డిసెంబర్ 09):

పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతున్న వేళ యర్రగొండపాలెం సీఐ సి హెచ్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ లు, పోలీసు సిబ్బంది పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకున్నారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపారుల ఆక్రమణలను తొలగించారు. ఎవరైనా రోడ్లపై వాహనాలు నిలిపినా, నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లు లేకుండావాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.రోడ్లకు ఇరువైపులా షాపుల నిర్వహణ దారులు ఆక్రమిస్తే,వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో బూత్ కమిటీల ఏర్పాటు



**- బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు**

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 09):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాలలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. పివి కృష్ణారావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ బలోపేతానికి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా నాయుడు పల్లి, మన్నెంవారి పల్లి, పెద్ద యాచవరం ,మొద్దుల పల్లి, గ్రామాలలో సోమవారం బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బూత్ అధ్యక్షులుగా, గ్రామ అధ్యక్షులుగా , సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శాతరాజు పల్లి ప్రవీణ్, సతీష్, ఆంజనేయులు, రాఘవేంద్ర, జాషువా,హింది లెక్చరర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులలో రస్తా సమస్యల పరిష్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 09):

ప్రభుత్వం రెవిన్యూ సమస్యలు పరిష్కరించే నిమిత్తం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మనపల్లి గ్రామంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా ఉన్న భూముల లోకి వెళ్ళు రస్తా సమస్యలను సోమవారం 3 చోట్ల సదరు సమస్యలను తహసీల్దార్ కె.చిరంజీవి, ఇరువర్గాల వారిని అక్కడిక్కడే నోటిసులు ఇచ్చి క్షేత్ర స్థాయి పరశీలన చేసి రస్తా సమస్యను పరిష్కరించి జేసిబి సహాయముతో రస్తా ని ఏర్పాటు చేశారు. జమ్మనపల్లి గ్రామ సభలో సోమవారం 39 అర్జీలు రాగా, వాటిలో 7 అర్జీలు రస్తా సమస్యకు, 2 అర్జీలు జనన ధ్రువీకరణ పత్రమునకు,నాన్ అవెలబిలిటీ సర్టిఫికెట్ మొత్తం 9 అర్జీలు యొక్క సమస్యను పరిష్కరించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సంజీవయ్య, వీఆర్వో బాష, వీఆర్ఏ బ్రహ్మయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# మండలంలోని ప్రాథమిక వైద్యశాలలపై అధికారులు దృష్టి సారించాలి

అగ్ని న్యూస్,రాచర్ల (డిసెంబర్ 09):

మండలం లోని అనుములవీడు, ఆకవీడు ప్రాథమిక వైద్యశాలలపై అధికారులు దృష్టి సారించాలని బీజేపీ నాయకులు ఉదయ్ శంకర్ విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారులు సిబ్బంది బాధ్యత రాహిత్యంగా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని ,రోగుల గురించి పట్టించుకోవడం లేదని, సక్రమంగా డ్యూటీకి రారని, సమయపాలన పాటించడం లేదని వివిధ రకాల ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. 24 గంటల వైద్యశాలలో ఏ ఒక్కరు కూడా 24 గంటలు ఉండడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారని తెలిపారు. స్థానికంగా ఉండవలసిన వైద్య సిబ్బంది అక్కడ ఉండకుండా ఇతర ప్రాంతాల్లో ఉంటూ నామ్ కే వాస్తిగా విధులకు హాజరవుతున్నారు.ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. డ్యూటీ కి వచ్చినా రాకపోయినా వైద్య అధికారులు సిబ్బంది కుమ్మక్కై ఎక్కడెక్కడ నుండో ఎఫ్ ఆర్ ఎస్ వేసుకుంటూ జీతాలు పొందుతున్నారని వినిపిస్తోంది న్నారు. అక్కడ పనిచేసే వైద్యాధికారులు సిబ్బందిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి అన్నారు. అధికారులు విచారణ చేసి వదిలేస్తున్నారే తప్పా, చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలపై జిల్లా వైద్యాధికారికి, వైద్య శాఖ రాష్ట్ర అధికారులకు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందనిబిజెపి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తెలిపారు.

# మండలంలో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్9):

మండలంలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 37 బృందాలుగా విడిపోయి సుమారు 33 గ్రామాలలో 2532 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న మాల్ ప్రాక్టీస్ కేసులు అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 36కేసులు లకుగాను ఒక లక్ష 36వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం పి.వి. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి పి ఈ, ఒంగోలు హైమావతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ఎస్. సియా నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం, గిద్దలూరు వివిధ మండలాల ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.



## బసవ పురం రెవిన్యూ సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (డిసెంబర్ 09):

మండలం లోని బసవపురం గ్రామంలో సోమవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.ఎమ్మార్వో సురేష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. రెవిన్యూ సమస్యలపై 23 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవరెడ్డి,వీఆర్వోలు రమేష్, రాణా ప్రతాపరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పిచ్చయ్య, కంప్యూటర్ ఆపరేటర్ వినోద్, టిడిపి నాయకులు కాటసాని రామిరెడ్డి ,మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గొట్లగట్లు సర్పంచ్ సుఖదేవ్, వెలుగొండ దేవస్థానం మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, అంకాల రోశయ్య, నాగేశ్వరావు, శ్రీకాంత్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 09):

వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని శాసనసభ్యులు అశోక్ రెడ్డి వైద్యులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఆయన వైద్యశాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న వైద్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై మాట్లాడుతూ పేద ప్రజలు, ప్రభుత్వ వైద్యశాలలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకంతో వస్తున్నారని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికీ మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. వైద్యశాలలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు. గత వైసిపి పాలనలో ప్రభుత్వ వైద్యశాల నిర్మాణంలో అనేక తప్పిదాలు జరిగాయని, తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తే,గత వైసీపీ పాలకులు దానిని 40 పడకల ఆసుపత్రి గానే కుదించి, వైద్యశాల నిర్మాణం చేపట్టిన మెగా కంపెనీ బిల్డింగ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, డొల్లతనం ప్రదర్శించారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఆదాం, వైద్యశాల సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కుట్టు మిషన్లు పంపిణీ



వి207ఎ, రీజియన్ -4 , మార్కాపురం వాసవి క్లబ్స్ గ్రూప్ (వాసవి క్లబ్, వాసవి విజన్ క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆదర్శ్ కపుల్స్ క్లబ్, వనిత క్లబ్ తర్లుపాడు) , వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సహకారముతో రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ ఆధ్వర్యములో కుట్టు మిషన్లు పంపిణీ చేయడము జరిగినది,ఈ కార్యక్రమమునకు ఐఇసి ఆఫీసర్( మిషన్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్): గోల్ల వెంకట సుబ్బారావు, ఐఇసి ఆఫీసర్స్ గోల్ల వరలక్ష్మి, దేసు వెంకట ప్రసాదరావు, సూరే ఉమాదేవి,ఐపిసి ఆఫీసర్: గంగిశెట్టి కిరణ్ కుమార్, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు, జోన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్స్: గార్లపాటి రామకృష్ణ రావు, సూరే శ్రీదేవి, కందారి రవికుమార్, పెరుమాళ్ల లక్ష్మీ కుమారి, చినమనగొండ శివకుమార్, పాదర్తి హరిబాబు, సముద్రాల రమేష్ కువార్, వెలుగూరి వెంకటేశ్వర్లు, కొప్పరపు రంగరత్నమ్మ తదితరులు పాల్గొనడము జరిగినది.

# ఇసుక స్టాక్ యార్డ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం : పట్టణం లోని బైపాస్ రోడ్ లో ఉన్న బోడపాడు జంక్షన్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇసుక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ యార్డ్ ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రభుత్వం నిర్ణయించిన టన్ను ఇసుక ధర 1280 రూపాయలకే లభిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళ కు 13 వేల రైళ్లు

(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

మహా కుంభమేళాకు 13 వేల రైళ్లు నడపనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 3 వేల ప్రత్యేక రైళ్ల తో పాటు మొత్తంగా 13 వేల రైళ్లు నడపనున్నట్లు ప్రకటించారు. ప్రయాగరాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కుంభమేళ జరగనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దాదాపు 2 కోట్ల వరకు భక్తులు రైళ్ల ద్వారా కుంభమేళాకు చేరుకునే అవకాశం ఉండడంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.






# భూ ఆక్రమణ దారులపై క్రిమినల్ చర్యలు తప్పవు

మొదటి పేజి తరువాయి

పెడుతున్నారు అని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన స్పందించట్లేదని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి తెలిపారు. చెన్నారెడ్డి పల్లి సర్వే నంబర్ 20-2 లో 5.34 సెంట్ల భూమి లో పిన్నిక వెంకటేశ్వర్లు తండ్రి చిన్న పుల్లయ్య వారికీ అన్నా తమ్ముల భాగపంపకాల ద్వారా 1.94 సెంట్ల భూమి సంక్రమించగా సదరు భూమిని పోలేబోయిన వెంకటేశ్వర్లు, అక్రమంగా ఆన్లైన్ లో ఎక్కించు కున్నాడని పదుల సంఖ్యలో బాధితులు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తో మొర పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఇంతటి భూ కబ్జా దారుణ్ణి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు చేయాలని తహసీల్దార్ యూ విజయ భాస్కర్ కు ఆదేశాలు జారి చేశారు. ఇలాంటి వారి కోసం బాధితుల పక్షాన నిలబడేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఇలాంటి భూ కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. బాధితుల పక్షాన ఎప్పుడు కందుల నారాయణ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఇలాంటి భూ అక్రమాలు పునరావృత్తం కాకుండా ఈ ప్రభుత్వం లో కఠినముగా వ్యవహరించాలని తహసీల్దార్ కు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సదస్సుల నోడల్ ఆఫీసర్ బి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓ ఆర్డీ సుకుమార్, టీడీపీ నాయకులు ఈర్ల వెంకటయ్య, గౌతుకట్ల సుబ్బయ్య,రోశప్ప నాయుడు, గుర్రపూసల నరసింహ, ఈర్ల పెద్ద కాశయ్య, సాంతయ్య, శ్యాం, గణేష్,రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)